Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 200 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 18 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## మోదీని కలిసిన వరుణ్ గాంధీ

### మళ్లీ యాక్టివ్ రాజకీయాల్లో పాల్గొనే అవకాశం



**న్యూఢిల్లీ :** పశ్చిమబెంగాల్‌తో సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలను ప్రకటించడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ మాజీ ఎంపీ వరుణ్ గాంధీ తన భార్య, కుమార్తెతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మంగళవారం నాడు కలుసుకున్నారు. ఆయన ఆశీస్సులు, మారదర్శకత్వాన్ని కోరుకున్నారు. ప్రధానిని కలిసిన ఫోటోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. తమ మధ్య అర్థవంతమైన భేటీ జరిగిందని, భరోసా కలిగించే చక్కటి అనుభవం తనకు కలిగిందని వరుణ్‌గాంధీ పేర్కొన్నారు. ప్రధాని ఆశీస్సులు, మార్గదర్శకత్వం అందుకునేందుకు మోదీని కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానని వరుణ్‌గాంధీ పేర్కొన్నారు. ఒక తండ్రి సమక్షంలో ఉన్నంత భరోసా తనకు కలిగిందని, ఈ దేశానికి, ప్రజలకు నిజమైన పరిరక్షకులుగా ప్రధాని నిలుస్తున్నారనే నమ్మకం మరింత బలపడిందని ఆ ట్వీట్‌లో తెలిపారు.

**బీజేపీతో కొద్దికాలంగా బలహీనపడిన సంబంధాలు**

మూడుసార్లు ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీకి, బీజేపీకి మధ్య సంబంధాలు కొద్దికాలంగా బలహీనపడ్డాయి. 2009 నుంచి 2019 వరకూ ఆయన యూపీలోని పిలిభిత్ నియోజకవర్గానికి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయనకు టిక్కెట్ ఇచ్చేందుకు పార్టీ నిరాకరించింది. ఆ సీటును జితిన్ ప్రసాదకు ఇవ్వడం, ఆయన గెలవడంతో కేంద్ర మంత్రి కావడం జరిగింది. వరుణ్ గాంధీ తల్లి, బీజేపీ సీనియర్ నేత మేనకా గాంధీకి సుల్తాన్‌పూర్ నుంచి బీజేపీ టిక్కెట్ ఇచ్చినప్పటికీ ఆమె ఓటమి పాలయ్యారు. కీలకమైన సంస్థాగత పదవుల నుంచి కూడా ఆమెను తొలగించడంతో బీజేపీకి, గాంధీ కుటుంబానికి మధ్య మరింత దూరం పెరిగింది. రైతుల అంశాలు, యువతకు సంబంధించిన అంశాలతో సహా పలు అంశాలపై వరుణ్ గాంధీ ప్రభుత్వ విధానాలను విమర్శించిన సందర్భాలు కూడా చోటు చేసుకున్నాయి.

**తిరిగి రాజకీయాల్లోకి..**

వరుణ్ గాంధీ తాజాగా ప్రధానిని కలుసుకోవడం, ఆయన మార్గదర్శకత్వాన్ని కోరుకోరడం, ప్రధాని నాయకత్వంపై ప్రశంసలు కురిపించడం కీలక పరిణామంగా చెబుతున్నారు. తిరిగి పార్టీలో చురుకుగా పనిచేసే అవకాశం ఉందని చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సంస్థాగత మార్పులు జరుగుతుండటం, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండటంతో మోదీని వరుణ్‌గాంధీ కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో బీజేపీలో వరుణ్‌గాంధీ కీలక పాత్ర పోషించారు. జనరల్ సెక్రటరీగా, పశ్చిమ బెంగాల్ ఇన్‌చార్జిగా కూడా పనిచేశారు.

## పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ..పరుగులు పెట్టిన అధికారులు

**విజయవాడ, (రాజధాని వార్తలు):** మైలవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాసిరకం భోజనం అంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా రంగంలోకి దిగారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో తారక రామానగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వడ్డిస్తున్న భోజనంపై విద్యార్థులను మంత్రి లోకేశ్ ఆరా తీశారు. 'భోజనం రోజూ బాగోవడం లేదా? ఆ ఒక్క రోజే బాగోలేదా?' అంటూ విద్యార్థులను ఈ సందర్భంగా ప్రశ్నించారు. పాఠశాలలో భోజనం బాగుంటుందంటూ మంత్రికి బదులిచ్చారు విద్యార్థులు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఆ తర్వాత సమీపంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని సైతం ఆయన సందర్శించారు. అందులోని చిన్న పిల్లలతో లోకేశ్ ముచ్చటించారు. ఆ తర్వాత పాఠశాల స్థితిగతులపై మైలవరం ఎంఈవో, హెడ్‌మాస్టర్‌తో లోకేశ్ మాట్లాడారు. ఆ క్రమంలో తనతో పాటు తెచ్చిన నివేదికపై ఎంఈఓతో లోకేశ్ చర్చించినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు, పార్టీ శ్రేణులకు ఎటువంటి సమాచారం ఇవ్వ కుండానే మంత్రి



లోకేశ్ ఈ పాఠశాలను సందర్శించారు. లోకేశ్ పర్యటనపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కూ ఎలాంటి సమాచారం అందలేదని తెలుస్తోంది. మంత్రి లోకేశ్ రాకను తెలుసుకున్న విద్యా శాఖ అధికారులు మైలవరానికి పరుగులు తీశారు.

## దివ్యాంగ శక్తి పథకం ప్రారంభానికి సర్వం సిద్ధం



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ తీసుకు వచ్చిన స్త్రీ శక్తి పథకం విజయవంతమైంది. తాజాగా రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఈ పథకాన్ని రేపు అంటే బుధవారం..ఉగాది పండగ కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు మంగళగిరిలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్, ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొనున్నారు. ఈ పథకం ప్రారంభించిన తర్వాత.. దివ్యాంగులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్ తదితరులు ఆ బస్సులో ప్రయాణించనున్నారు. అనంతరం దివ్యాంగులకు సీఎం చంద్రబాబు ఆత్మీయ విందు ఇవ్వనున్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని ఎమ్మెల్యేలు ప్రారంభించనున్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులతో కలిసి వారు ప్రయాణించనున్నారు. ఆ తర్వాత దివ్యాంగులతో కలిసి ప్రజాప్రతినిధులు భోజనం చేయనున్నారు. రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుకగా ఈ పథకాన్ని ప్రారంభించనుంది. ఈ దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులతోపాటు వారి వెంట వచ్చే సహాయకులకు లబ్ధి చేకూరనుంది. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీని ఈ పథకం ద్వారా కల్పించనుంది. 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు ఈ పథకం వర్తించనుంది. 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు ఈ 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రభుత్వం విస్తరించింది. ఈ పథకం అమలు కోసం ఏడాదికి రూ.207 కోట్లను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది. స్త్రీ శక్తి బస్సుల్లో దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కూటమి ప్రభుత్వం కల్పించింది. ఇప్పటికే స్త్రీ శక్తి పథకం ద్వారా 52 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.1,826 కోట్లకు పైగా ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది. డిసెంబర్ 3వ తేదీ దివ్యాంగుల దినోత్సవం. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్య పథకాన్ని చేపట్టనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉగాది పండగకు ఒక రోజు ముందు ఈ దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించనుంది.

## మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు సిద్ధం



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో గ్యాస్ సరఫరా విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ నుంచి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. మరికొన్ని మెట్రిక్ టన్నులు త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ఆసుపత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రజలు ప్యానిక్ అవకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ స్టాక్‌లను పెంచేలా చూడాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంచి, మెరుగైన పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్‌ను మరింత విస్తరించే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీలోని కేజీ బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయు వును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసేలా చూడాలని పేర్కొన్నారు. సీఎన్జీ, పీఎన్జీల వినియోగాన్ని గరిష్టంగా పెంచే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ఈ సమావేశానికి సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులు హాజరయ్యారు.

## నిందితులను కాపాడేందుకేనా ఈ డ్రామా...జగన్‌పై మంత్రి ఫైర్

**అమరావతి, (రాజధాని వార్తలు):** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లా డుతూ.. మాజీ మంత్రి వివేక హత్య కేసులో నిందితులను కాపాడేం దుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సొంత బాబాయ్ హత్య కేసులో నిందితులతో ప్రెస్‌మీట్లు పెట్టించడం జగన్ దిగజారుడు తనానికి పరాకాష్ఠ అని విమర్శించారు. 'అబద్ధాల పునాదుల మీద పుట్టిన పార్టీ వైసీపీ.. బాబాయ్‌ను చంపింది ఎవరో తెలిసినా సాక్ష్యాలు చెరిపేయడమే మీ పనా?' అని ప్రశ్నించారు. గుండెపోటు థియరీ నుంచి గొడ్డలి వేటు వరకు గంటకో మాట మార్చిన 'జగన్నాటకం' గూగుల్ టేకవుట్‌లో బట్టబయలైందని మంత్రి వ్యాఖ్యానించారు. సీబీఐ విచారణ వద్దని, నిందితుడు అవినాశ్ రెడ్డిని కాపాడటానికి బాంబులతో బెదిరిస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోరాడుతున్న వివేకా కన్నకూతురు సునీతమ్మపై అక్రమ సంబంధాల ముద్ర వేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీబీఐ కావాలన్నారు.. అధికారంలోకి వచ్చాక సీబీఐని తరిమికొట్టారు, ఇదేనా మీ నీతి' అంటూ మంత్రి విరుచుకుపడ్డారు. హత్య జరిగిన చోట రక్తపు మరకలను చెరిపేసి ఇంకో రకంగా చిత్రీకరించిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డిది అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. 'హత్య కేసును ఆస్తి, అక్రమ సంబంధాల వైపు తిప్పడం.. అసలు నిందితులను కాపాడేందుకేనా ఈ డ్రామా?' అని ప్రశ్నించారు. 15 రోజులకోసారి పక్క రాష్ట్రాల నుంచి



వచ్చి 3 గంటలు అబద్ధాలు చెబితే ప్రజలు నమ్మే రోజులు పోయాయని అన్నారు. ప్రజల మీద, కుటుంబ సభ్యుల మీద ప్రేమ లేదని.. కేవలం దోచుకున్న వారిని కాపాడటమే వైసీపీ ఏకైక అజెండా అని ఆరోపించారు. ఒక ఆడబిడ్డ న్యాయం కోసం ఏడుస్తుంటే ఆమెపైనే నిందలు వేయడం రాజకీయ సంస్కృతా అని నిలదీశారు. 'అరాచకాలు, హత్యలు చేశారు కాబట్టే ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు.. అది గుర్తుపెట్టుకోండి' అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.

## సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నా



**గుంటూరు/విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. నగరంలోని 57 డివిజన్లను కులాలు, మతాలకు అతీతంగా అభివృద్ధి చేశామన్నారు. నేటి(మంగళవారం)తో నగర పాలక సంస్థ పాలక వర్గం పదవీ కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం గుంటూరులో మేయర్ కోవెలమూడి రవీంద్ర విలేకర్లతో మాట్లాడుతూ కార్పొరేషన్ 10 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. పాలనాపరంగా తనకు ప్రతి ఒక్కరూ సహకరించారన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.200 కోట్ల పనులకు నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.279 కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. రహదారులు, మురికి కాలువలపై దృష్టి సారించి వాటిని పూర్తి చేశామని రవీంద్ర తెలిపారు. మూడో ఫేజ్ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన వారికి తాను మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే నష్ట పరిహారాన్ని చెల్లించామన్నారు. మార్చి 31 నాటికి శంకర్ విలాస్ బ్రిడ్జి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కొల్లి శారదా మార్కెట్ టెండర్లలో చరిత్ర సృష్టించామని ఆయన గుర్తు చేశారు. రేపటి (బుధవారం) నుంచి నిత్యం ప్రజల్లో ఉంటానని విశాఖపట్నం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. సీఎం చంద్రబాబు ఎటువంటి బాధ్యత అప్పగించినా చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. నగర మేయర్‌గా 11 నెలల పాటు తనకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు చెప్పారు. నగర పాలక సంస్థ మేయర్‌గా పదవీకాలం నేటి (మంగళవారం)తో ముగిసింది. ఈ నేపథ్యంలో పీలా శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ.. టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా, జీవీఎంసీ ప్రతిపక్ష నేతగా తాను నాలుగేళ్ల పాటు పని చేశానన్నారు. టీడీపీ తరఫున తొలి జీవీఎంసీ మేయర్ తనేనని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు శ్రీనివాసరావు. మేయర్‌గా పనిచేసే అవకాశం తనకు ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన హయాంలో రూ.760 కోట్ల అభివృద్ధి పనులు చేశానని వివరించారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసం ధానం చేసే విధంగా రహదారులను అభివృద్ధి చేశానని చెప్పారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని.. ఈ ముగ్గురికి ప్రథమ పౌరుడిగా తనకు స్వాగతం పలికే గొప్ప అవకాశం కలిగిందని గుర్తు చేసుకు న్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో స్వయంగా ముచ్చటించిన క్షణాలు తనకు మంచి జ్ఞాపకంగా నిలిచాయని పీలా శ్రీనివాసరావు సంతోషం వ్యక్తం చేశారు.

# మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నప్పుడే మహిళ సాధికారత సాధ్యం

## - చదువుకునే పెళ్లయిన మహిళలకు మెటర్నటి లీవ్స్ మంజూరు - పార్లమెంట్, అసెంబ్లీలలో ప్రాతినిధ్యం పెరగాలి















**అమరావతి, (రాజధాని వార్తలు):** మహిళలు నాయకత్వ లక్షణాలు పెంచుకొని స్వతంత్రంగా వ్యవహరించినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుంది. అమరావతిలోని విట్ విశ్వవిద్యాలయంలో సొసైటీ ఫర్ పబ్లిక్ లా అండ్ గవర్నెన్స్ విట్ ఏపీ-స్కూల్ ఆఫ్ లా వారు నిర్వహించిన Barriers & Building Futures Women in Leadership in the Contemporary World అనే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే మహిళలు, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ముందుకు సాగుతున్నారని ఇంకా మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం ఇంటి నుండే మొదలు కావాలన్నారు. ఆడ,మగ అనే తేడా లేకుండా సమానంగా చూసే సంస్కృతి పెంపొందించాలన్నారు. స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ అమలవుతున్నప్పటికీ పదవుల్లో ఆడవారు ఉన్న పెత్తనం మాత్రం మగవారి చేతిలో సాగుతుందని ఈ విధానానికి స్వస్తి పలికి మహిళల స్వతంత్రంగా వ్యవహరించాలన్నారు.

చదువుకునే మహిళలకు వివాహమైనప్పుడు వారి విద్యకు ఆటంకం కలగకుండా కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో మెటర్నటీ లివ్స్ ను మంజూరు చేయాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని చట్టాలు చేసే చట్టసభల్లో కీలక భూమిక పోషించాలన్నారు. మహిళల రక్షణ, సంరక్షణ ఏ ఒక్కరి బాధ్యత కాదని అది సమాజం మొత్తం సమిష్టి బాధ్యతన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతలైన బాల్యవి వాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు, సోషల్ మీడియా మిస్ లీడ్స్ వంటి అంశాలకు వ్యతిరేకంగా మహిళా కమిషన్ పనిచేస్తుందని సమా జం కూడా వీటికి వ్యతిరేకంగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అనేది అత్యంత కీలకమైనది. మహిళలు కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికి మరియు దేశ నిర్మాణానికి కూడా బలమైన పునాదులుగా నిలుస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మహిళల హక్కులను కాపాడేందుకు, వారికి న్యాయం అందించేందుకు, భద్రతను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. మహిళల సమస్యలను పరిష్కరించడం మాత్రమే కాకుండా వారికి అవగాహన కల్పించడం కూడా మా ముఖ్య బాధ్యతగా భావిస్తున్నామన్నారు.

# భారతదేశం - యూకే వాణిజ్య సంబంధాల బలోపేతమే లక్ష్యం - బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ పర్యటన



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** భారతదేశం - యునైటెడ్ కింగ్‌డమ్ మధ్య వాణిజ్య బంధాలను మరింత పటిష్టం చేసే దిశగా అడుగులు పడ్డాయి. ఇందులో భాగంగా, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ వైన్ ఓవెన్, తన అధికారిక బృందంతో కలిసి మంగళవారం విశాఖపట్నం ప్రత్యేక ఆర్థిక మండలిని సందర్శించారు.

కీలక అంశాలు: వియస్ఇజడ్ కార్యకలాపాల పరిశీలన: వియస్ఇజడ్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీనివాస్ ముప్పాల, డిప్యూటీ హై కమిషనర్‌కు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జోన్‌లోని కార్యకలాపాలు, ఇక్కడ కొలువై ఉన్న వివిధ అంతర్జాతీయ పరిశ్రమలు, ఎగుమతి వ్యాపారాల గురించి సమగ్రంగా వివరించారు.

వాణిజ్య ఒప్పందాలపై చర్చ:
ఇరు దేశాల మధ్య ప్రస్తుతం జరుగుతున్న వాణిజ్య ఒప్పంద చర్చల ప్రాముఖ్యతను గారెత్ వైన్ ఓవెన్ నొక్కి చెప్పారు. ఈ ఒప్పందాలు కుదిరితే రెండు దేశాల వ్యాపార వర్గాలకు అపారమైన అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

యూకేలో పెట్టుబడి అవకాశాలు: బ్రిటిష్ ప్రతినిధి బృందం యూకేలో ఉన్న వ్యాపార అనుకూల వాతావరణం, పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను ఒక ప్రెజెంటేషన్ ద్వారా వివరించింది.

సందేహాల నివృత్తి: వియస్ఇజడ్ ఎగుమతిదారులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో, బ్రిటన్‌తో కలిసి పని చేసేందుకు ఉన్న మార్గాలపై చర్చించారు. ఎగుమతిదారులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రతినిధి బృందం సమాధానాలిచ్చింది.

సుస్థిరతకు సంకేతం:
పర్యటన ముగింపులో, పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర భాగస్వామ్యానికి గుర్తుగా గారెత్ వైన్ ఓవెన్, ఇతర అధికారులు వియస్ఇజడ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ పర్యటన ఉత్తరాంధ్ర ప్రాంతంలోని పరిశ్రమలకు, అంతర్జాతీయ వాణిజ్యానికి కొత్త ఊపిరి పోస్తుందని పారిశ్రామిక వర్గాలు భావిస్తున్నాయి.

# సిఎస్‌తో భేటీ అయిన తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా మేజర్ జనరల్ అజయ్ మిశ్రా



**అమరావతి, (రాజధాని వార్తలు):** తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా మేజర్ జనరల్ అజయ్ మిశ్రా నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం ఎపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.సాయి ప్రసాద్‌తో మర్యాద పూర్వకంగా భేటి అయింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆర్మీ సంబంధిత యూనిట్లు ఇతర అంశాలకు సంబంధించి భూములు కేటాయింపు తదితర అంశాలపై వారు సిఎస్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో కల్నల్ సురేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అమరావతి గుత్తేదారులకు సులభరీతిన కంకర, ఇసుక, మట్టి

## - భూగర్భ వనరులు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా



**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతి పనుల పురోగతిలో అంతర్భాగమైన కంకర, ఇసుక, మట్టి వంటివి గుత్తేదారులకు సులభరీతిన లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని భూగర్భ వనరులు, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి, తిరుపతి ఆర్థిక మండలి సిఇఓ ముఖేష్ కుమార్ మీనా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు అదేశాల మేరకు అన్ని రకాల మైనింగ్ అనుమతుల విషయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనల సరళీకరణను కూడా చేపట్టామన్నారు. సిఆర్డిఎతో కలిసి అమరావతి నిర్మాణ పనులకు సంబంధించి ప్రధాన గుత్తేదారులుగా ఉన్న ఎల్ అండ్ టి, మేఘా, ఎన్‌సిసి, బిఎస్‌సిపిఎల్, ఆర్ విఆర్ సంస్థల ప్రతినిధులతో మీనా మంగళవారం సచివాలయం వేదికగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ గుత్తేదారుల ఆకాంక్షల మేరకు సాధ్యమైనంత తక్కువ దూరంలోనే ఈ వనరులు లభించేలా చర్యలు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఎంతమేర గ్రావెల్, మట్టి, ఇసుక వంటివి అవసరం అవుతాయన్న దానిపై అంచనాలు సమర్పిస్తే తదనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తామని వివరించారు. కృష్ణా జిల్లాలో అటవీ అనుమతుల పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుత్తేదార్లు మీనా దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ బాలాజీ నుండి వివరాలు తీసుకున్నారు. ఎట్టి పరిస్థితులలోనూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపవలసిందేనని, సమస్యల పేరిట పనులు అగేందుకు వీలు లేదని స్పష్టం చేసారు. కలెక్టర్ల సదస్సులో సిఎం ఏమి సూచించారన్న దానిని పరిగణనలోకి తీసుకోవాలని, సమస్యలకు పరిష్కారం చూపేందుకే మనం ఉన్నామన్న విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. సిఆర్ డిఎ కమీషనర్ కన్నబాబు మాట్లాడుతూ మంచి మెటిరియల్ లభించాలంటే కొన్ని సందర్భాలతో దూరం వెళ్లవలసి రావాచ్చని గుత్తేదార్లు సహకరించాలని తెలిపారు. గుత్తేదార్లు మాట్లాడుతూ గతంతో పోల్చితే అనుమతులు వేగవంతం అయ్యాయని సంతోషం వ్యక్తం చేసారు. తమకు అవసరమైన కేటాయింపులు జరుగుతున్నాయని వివరించారు. సమావేశంలో భూగర్భ వనరులు, గనుల శాఖ సంచాలకులు చంద్రశేఖర్, సమీప జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ హైబ్రిడ్ సమావేశంలో పాల్గొన్నారు.

# వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి పురస్కరించుకొని శ్రీ పొట్టి శ్రీరాములు వాకర్స్ క్లబ్ నెల్లూరు వారు ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ వి కేశవులు సౌజన్యంతో అందరికీ మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు శింగంశెట్టి మురళీ మోహన్ రావు మాట్లాడుతూ..58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టి దేశంలో భాషా ప్రయోక్త రాష్ట్రాలు ఏర్పడడానికి కారణమయ్యారు. శ్రీ పొట్టి శ్రీరాములు. నెల్లూరులో హరిజన ఆలయ ప్రవేశం కోసం వేణుగోపాలస్వామి ఆలయంలో దీక్ష చేశారు. అంతేకాక ఎన్నో స్వాతంత్ర ఉద్యమాల్లో పాల్గొన్న పొట్టి శ్రీరాములు మన నెల్లూరు వారు కావడం గర్వకారణం. ఈరోజు అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్ విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వారి త్యాగాలను మరవకూడదని భావితరాలకు వీరి గురించి చెప్పాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శింగంశెట్టి మురళీమోహన్ రావు, వాకర్స్ ఇంటర్నేషనల్ 203 గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు, గౌరవాధ్యక్షులు పప్పు నారాయణ, సెక్రటరీ జి. సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారు వై రవి, ట్రెజరర్ ఎస్ అభిషేక్, వైస్ ప్రెసిడెంట్ ఎం హరినాథ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ వీ.కేశవులు జాలివాకర్ షేక్ అబ్దుల్ మజీద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎస్ పెంచల నరసింహ, ఎస్వీఎస్ సత్యం, వై రవికుమార్, మస్తానయ్య,ఎస్. జై రామయ్య, టీచర్ శ్రీనివాసులు, యోగ రవీంద్ర, శేగు రాము, వెంకీ, మరియు ఇతర వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

# పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచండి : కమిషనర్ వై.ఓ నందన్




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విద్యార్థి దశలో ఎంతో కీలకమైన పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలలను ఆదర్శంగా నిలపాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆకాంక్షించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన ద్వారా ఆయన విద్యార్థులకు శుభాశీస్సులు తెలియజేశారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు 1500 విజయ దీపిక ఎగ్జామ్ గైడ్ కాపీలు, 1500 ఎగ్జామినేషన్ కిట్లను పూర్తి ఉచితంగా అందజేసి పరీక్షలలో విద్యార్థులంతా ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రోత్సహించామని తెలిపారు. ఉపాధ్యాయులు శిక్షణలో అందించిన విషయ పరిజ్ఞానాన్ని, పరీక్షల నిర్వహణలో మెళకువలను పాటిస్తూ, ఒత్తిడి లేకుండా పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని కమిషనర్ ఆకాంక్షించారు.

# జాతీయ ఉగాది సేవా పురస్కారం అందుకున్న అందే శ్రీనివాసులు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరుకు చెందిన ఎస్.వి.ఆర్. స్కూలు కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కోట మండలంలోని సాధీ మంజిల్ నందు జాతీయ ఉగాది సేవా పురస్కారాన్ని అందుకున్నారు. అందే శ్రీనివాసులు 25 సంవత్సరాలుగా విద్యా పరంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ముఖ్యంగా గవర్నమెంట్ స్కూల్లో సరస్వతీ విగ్రహాలు ప్రతిష్టించడం, అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు తోడ్పడుతున్నారు. 10వ తరగతి సాధించిన మెరిట్ విద్యార్థులకు గోల్డ్ మెడల్ తోపాటు బహుమతులు అందజేశారు. సేవా కార్యక్రమాల్లో అందే శ్రీనివాసులు చేస్తున్న కృషిని అభినందిస్తూ ముఖ్యఅతిధులు జాతీయ ఉగాది సేవా పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎం.వి.రావు ఫౌండేషన్ ఛైర్మన్ ఎం.లీలా మోహన్ కృష్ణ, మనం



ఫౌండేషన్ ఛైర్మన్ చక్రవర్తి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, వివిధ జిల్లాల కళాకారులు, కవులు, స్వచ్ఛంధ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉగాది సేవా పురస్కారం అందుకున్న మురళీమోహన్ రాజు


**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరుకు చెందిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, యువ రచయిత ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కోట మండలంలోని సాధీ మంజిల్‌నందు జాతీయ ఉగాది సేవా పురస్కారాన్ని అందుకున్నారు. మురళీమోహన్ రాజు గత 19 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడ్డారు. జాతీయ నాయకుల జయంతుల, వర్ధంతుల కార్యక్రమాలను చేపడుతూ విద్యార్థులకు అవగాహనాన కల్పించడంలో ముందంజలో ఉండేవారు. విద్యార్థులకు ఆట, పాటల ద్వారా, కూచిపూడి నృత్యాల ద్వారా పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. సేవా కార్యక్రమాల్లో మురళీమోహన్ రాజు రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నందుకు కృషిని అభినందిస్తూ రచయిత మురళీమోహన్ రాజుకు జాతీయ ఉగాది సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.రావు ఫౌండేషన్ ఛైర్మన్ ఎం.లీలా మోహన్ కృష్ణ, మనం ఫౌండేషన్ ఛైర్మన్ చక్రవర్తి చేతులు మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తోటి కళాకారులు, కవులు, స్వచ్ఛంధ సేవకులు మురళీమోహన్ రాజును అభినందించారు.

# ఘనంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ కూడలి వద్ద పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి త్యాగం మనకు ఎప్పటికీ మార్గదర్శకం. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరం ఆచరణలో పెట్టాలి : కలెక్టర్ హిమాన్ను శుక్ల.

# "అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోండి"






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు సెంట్రల్ జైలులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని పరామర్శించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, ఆనం విజయ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతుంది. వైయస్ఆర్ సీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి రెండు ఏళ్ళుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. హత్య కేసులో అసలైన నేరస్థులను వదిలిపెట్టి పిన్నెల్లి, ఆయన సోదరుడుపై అక్రమ కేసు మోపారు. గతంలో ఎస్పీ సైతం ఈ హత్య కేసులో వారికి సంబంధం లేదు అని చెప్పారు. 96 రోజుల నుండి పిన్నెల్లి సోదరులు జైలు జీవితం అనుభవిస్తున్నారు. పిన్నెల్లి ఆరోగ్యం క్షీణించింది, ఛార్జ్ షీట్ వేసి 90 రోజులు పైన అయినా బైయిల్ రాలేదు. ఈ దుశ్చర్యకు తగిన ప్రతిఫలం చంద్రబాబు, లోకేష్ అనుభవిస్తారు. అకారణంగా, అక్రమ కేసు మోపి పిన్నెల్లి, ఆయన సోదరుడుని హింసిస్తున్నారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు, రేపు వైయస్ఆర్ సీపీ అధికారంలోకి వస్తే, ఇలాంటి చర్యలే పునరావృతం అవుతాయని గుర్తుంచుకోండి.

# "అమరజీవికి కాకాణి ఘన నివాళి"

- "తెలుగు రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన త్యాగమూర్తి, పొట్టి శ్రీరాములు - కాకాణి"




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నిరుపమాన త్యాగాన్ని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి వర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "కాకాణి గోవర్ధన్ రెడ్డి. తెలుగు ప్రజల కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలని 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు. పొట్టి శ్రీరాములు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, దళితుల దేవాలయ ప్రవేశం కోసం, అస్పృశ్యత నివారణ కోసం ఎంతో కృషి చేసిన మహానుభావుడు. 1952, డిసెంబర్ 15న తెలుగు ప్రజల ఆశయం కోసమే ఆయన ప్రాణత్యాగం చేశారు. ఆయన బలిదానం వల్లనే 1953, అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం మనకు ఏర్పడింది. పొట్టి శ్రీరాములు త్యాగం కేవలం ఆంధ్ర రాష్ట్రానికే పరిమితం కాలేదు. భారతదేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన మరణం ఒక బలమైన పునాదిగా నిలిచింది. తెలుగు జాతి ఉన్నంత వరకు, ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన ఆ మహనీయుని పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది.

పొట్టి శ్రీరాములు నడయాడిన నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టాలని దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పొట్టి శ్రీరాములు అభిమానుల కోరిక మేరకు ఆయన త్యాగాలను దృష్టిలో ఉంచుకొని దశాబ్దాల కాలంగా ఉన్న కోరికను మన జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసి ఆయన పేరును ప్రతినిత్యం స్మరించుకునే అవకాశం మనకు కల్పించారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను గౌరవిస్తూ, ఈ రోజు ఆయనను స్మరించుకోవడం బాధ్యతగా భావిస్తున్నా.

# అన్నదాతలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

- 'రైతన్న మీకోసం' వారోత్సవాలను ప్రారంభించిన మంత్రి - కొండపల్లి శ్రీనివాస్




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సర్ఫ్, ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గజపతినగరం శివారు ఎం.వెంకటాపురం గ్రామంలో "రైతన్న మీకోసం" వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండపల్లి మాట్లాడుతూ 'రైతన్న మీకోసం' వారోత్సవాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరువ చేస్తామన్నారు. ప్రతి రైతుకు అండగా ఉంటూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జే.డీ రామారావు, మాజీ మంత్రి పడాల అరుణ, ఏఎంసీ ఛైర్మన్ గోపాలరాజు, ఏఎంసీ వైస్ ఛైర్మన్



కోరాడ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మాజీ జడ్పీటీసీ మక్కు శ్రీథర్, ఏ.వో కిరణ్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు బంగారు నాయుడు, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బడబాగ్నిలో బతుకు'బండ'లు!

భారత గణతంత్ర రాజ్యం ఆవిర్భవించిన అయిదు సంవత్సరాలకు రెండు ఆధునిక ఉపకరణాలు భారతీయ గృహజీవనంలోకి ప్రవేశించాయి. అవి, ఒకటి ప్రెషర్ కుక్కర్, మరొకటి ఎల్పీజీ సిలిండర్. వీటి మూలాలు విదేశాలలో ఉన్నప్పటికీ, ఆధునిక భారతీయ కుటుంబంలో ఒక అనివార్యమైన భాగంగా, ఒక ఆకాంక్షాత్మక జీవన శైలికి ఆలంబనగా ఉన్నాయి. వంటగదిలో ఒకటి లేదా రెండు ప్రెషర్ కుక్కర్‌లు, ఎల్పీజీ సిలిండర్లు ఉండడమనేది నేటి భారతీయ కుటుంబ ప్రతిష్ఠ, శ్రేయస్సు, సామాజిక ఆకాంక్షలకు ఒక తార్కాణం. గత శతాబ్ది సినిమాలలో హీరో లేదా హీరోయిన్ కుటుంబ పేదరికాన్ని సూచించేందుకు కట్టెల పొయ్యిపై వంట చేస్తూ, చుట్టుముట్టిన పొగతో ఊపిరాడక సతమతమవుతున్న ఒక మహిళను చూపించడం సర్వసాధారణంగా ఉండేది. ఎల్పీజీ సిలిండర్‌కు ఉన్న రాజకీయ ప్రాధాన్యమూ తక్కువేమీ కాదు. గ్రామీణ ప్రాంతాల పేద కుటుంబాలకు పరిశుభ్రమైన వంట ఇంధనాన్ని సమకూర్చేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయువై? దీనిని 2016లో ప్రవేశపెట్టారు) ఆ రాజకీయ ప్రాధాన్యానికి అద్దం పడుతుంది. ప్రధానమంత్రి నుంచి అమితానందంతో, ఎనలేని కృతజ్ఞతా భావంతో ఎల్పీజీ సిలిండర్లు అందుకుంటున్న గ్రామీణ మహిళలను చూపిస్తున్న వాణిజ్య ప్రకటనలు బీజేపీ ప్రచార వ్యూహాలలో అగ్రస్థానంలో ఉండటం రెడ్ సిలిండర్ల రాజకీయ ప్రాధాన్యాన్ని మరింతగా విశదం చేస్తోంది. అయితే సగటు భారతీయ కుటుంబ శ్రేయస్సుకు దోహదం చేస్తోన్న ఎల్పీజీ సిలిండర్ల సరఫరా ఇప్పుడు ప్రపంచ భౌగోళిక రాజకీయాల సుడిలో చిక్కుకుంది. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్‌ల యుద్ధం, పర్యవసానంగా హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఇరాన్ ఆంక్షలు విధించడంతో, లక్షలాది సామాన్య కుటుంబాల వంటశాలలకూ ఆ యుద్ధతాకిడి చేరింది. భారత్‌కు దిగుమతి అయ్యే ఎల్పీజీలో అత్యధిక భాగం హోర్ముజ్ జలసంధి ద్వారానే రవాణా అవుతుంది. ఇరాన్ పాలకులు భారత్ దిగుమతులకు ప్రత్యేక అనుమతి నిచ్చినప్పటికీ సమస్య తీవ్రత సత్వరం తగ్గిపోయేది కాదు. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల అమెరికా, యూరోపియన్ దేశాలలో పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెరుగుదల, వినియోగదారుల ఆగ్రహావేశాలకు ప్రపంచ మీడియా తీవ్ర ప్రాధాన్యం ఇస్తోంది. కానీ, అభివృద్ధి చెందుతున్న దేశాలపై, మరీ ముఖ్యంగా ఆ దేశాలలోని పేదల బతుకుదెరువుల పైన పడుతున్న యుద్ధ విషమ ప్రభావాల గురించి పట్టించుకోకపోవడం పూర్తిగా గర్హనీయం. ఘన ఇంధనాలను వంటచెరకు వాటికొక ఉదాహరణ మండించడం వాయు కాలుష్యానికి దారితీస్తుంది, దీని ప్రభావం ప్రజల, ముఖ్యంగా పేదల ఆరోగ్యంపై తీవ్రంగా ఉంటుంది. వంట కార్యకలాపాలలో ఉపయోగించే ఘన ఇంధనాల ప్రభావానికి సంబంధించి నాలుగు పరస్పర ప్రభావమున్న అంశాలు ఉన్నాయి. అవి: వర్గం, కులం, జెండర్, గ్రామీణ పట్టణ అంతరాలు. ఈ ఇంధనాల ఉపయోగం పేదల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఆర్థిక స్థితిగతులు కాస్త మెరుగ్గా ఉన్న కుటుంబాలపై కూడా దీని ప్రభావం ఉన్నా, పేదలపై ఉన్నంతగా ఉండదు. ఇందుకొక కారణం జనాభా సాంద్రత. గృహ సముదాయాలు కిక్కిరిసి ఉన్న ప్రాతాలలో పేదలు నివసిస్తుంటారు. వారు ఉండే గృహాలు ఇరుకుగా ఉంటాయి. పొయ్యి నుంచి లేచే పొగ ఇల్లంతా వ్యాపించడం పరిపాటి. నిర్దిష్ట గృహంలోనివారే కాకుండా ఆ ప్రాంతంలో నివసిస్తున్న ఇతరులు కూడా ఆ కాలుష్యం బారిన పడతారు. లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ తదితర పరిశుభ్ర ఇంధనాలు అందుబాటులో ఉండడమనేది కులంపై ఆధారపడి ఉన్నదని కూడా ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండిటిలోనూ ఎల్పీజీని ప్రధాన వంటగ్యాస్‌గా ఉపయోగించుకుంటున్న అగ్రకులాల కుటుంబాల శాతం, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తరగతులకు చెందిన కుటుంబాల శాతం కంటే మూడు లేదా నాలుగు రెట్లు అధికంగా ఉన్నది. ఆయా వర్గాల నివాసస్థలాలు కూడా ఆ వ్యత్యాసానికి కారణమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో సామాజికంగా అట్టడుగువర్గాల వారు సాధారణంగా ఊరికి దూరంగా నివాసముంటారు. ఆ ప్రదేశాలకు రవాణా సదుపాయాలు అంతగా ఉండవు. ఎల్పీజీ సిలిండర్లకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నా, వాటి రవాణాకు పలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ కారణంగా పట్టణ ప్రాంతాలలోని పేదల కంటే గ్రామీణ ప్రాంతాల పేదలు ఆధునిక ఇంధనాలపై కాకుండా సంప్రదాయ ఇంధనాలపైనే ఆధారపడడం తప్పనిసరి అవుతోంది. వంటగ్యాస్‌ను నిరుపేదలకూ అందుబాటులోకి తీసుకురావడంలో సరైన గుర్తింపు పొందలేకపోతున్న సంక్లిష్ట సమస్య ఇది. సంప్రదాయక ఇంధనాల (వంట చెరకు, పిడకలు, పంట అవశేషాలు మొదలైనవి)తో వంట చేసుకునే కుటుంబాలలో పొగ కాలుష్యానికి బాధితులు అవుతున్నది మహిళలు, బాలికలే. ఇది గ్రామీణ, పట్టణ ప్రాంతాల కుటుంబాలలో ఒకే విధంగా ఉంటోంది. ఆహారాన్ని తయారు చేసే బాధ్యత పూర్తిగా మహిళలది కావడమే ఇందుకు కారణం. కాగా వంటకు ఏ విధమైన ఇంధనాలను ఉపయోగించాలనే నిర్ణయం తీసుకోవడం సాధారణంగా పురుషుల బాధ్యతగా ఉంటోంది. మన సమాజంలో సర్వ సాధారణంగా ఉన్న జెండర్ అసమానతల దృష్ట్యా కుటుంబ బడ్జెట్‌లో మహిళా ఆరోగ్యానికి కేటాయింపులకు సరైన ప్రాధాన్యం లభించడం అరుదు. కుమార్తెలు బాల్యం నుంచే ఇంటి పనులు, ముఖ్యంగా వంట పనుల్లో తల్లికి సహాయ పడుతుంటారు. ఈ కారణంగా వారు చిన్న వయసు నుంచే వంటగదిలో పొగ కాలుష్యానికి గురవుతారు. వారిలో చాలామంది జీవితాలు ఆ తరువాత కూడా అటువంటి పరిస్థితులలోనే కొనసాగుతాయి.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 117 వినతులు : విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జీవీఎంసీలో అన్ని విభాగాలకు కలిపి 117 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాస రావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కమిషనర్లు డి.వి.రమణ మూర్తి, పి.నల్లనయ్యలతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 117 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా మధురవాడ జోన్‌కు 25, ఈస్ట్ జోన్‌కు 21, వెస్ట్ జోన్‌కు 06, నార్త్ జోనుకు 25, సౌత్ జోన్‌కు 07, పెందుర్తి జోన్‌కు 11, అగనంపూడి జోన్‌కు 01, గాజువాక జోన్‌కు 07, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ఢ అకౌంట్సు విభాగమునకు 05, రెవెన్యూ విభాగమునకు 21, ప్రజారోగ్య విభాగమునకు 09, పట్టణ ప్రణాళిక విభాగమునకు 64, ఇంజినీరింగు విభాగమునకు 13, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 04 కలిపి మొత్తంగా 117 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతి వారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి.విజయ భారతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి.రమణ, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, డీసీపీలు, ఏసీపీలు, యు సి డి డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శాంతి కుమారి, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల రక్షణపై ప్రత్యేక దృష్టి

**- డిజిటల్ యుగంలో ఆన్లైన్ మోసాలకు మోసపోవద్దు - వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్**






**విశాఖ: డాబాగార్డెన్స్, (రాజధాని వార్తలు):** ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో డాబా గార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిటీ పోలీస్ కమిషనర్ శంకబ్రత భాగ్చి హాజరయ్యారు. మరియు వినియోగదారుల కోర్టు జడ్జి అయినా జి. తనూజ రెడ్డి, కృష్ణమూర్తి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కళ్యాణ్ చక్రవర్తి, లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ థామస్ రవికుమార్, ఆర్గనైజేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ రామానుజన్ స్వామి, మరియు నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. సిటీ పోలీస్ కమిషనర్ శంకబ్రత భాగ్చి మాట్లాడుతూ ప్రతి ఏటా మార్చి 15 ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా, సురక్షితమైన ఉత్పత్తులు మరియు వినియోగదారుల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి. డిజిటల్ యుగంలో ఆన్లైన్ మోసాలను నిరోధించడానికి వినియోగదారుల చట్టంలో కఠినమైన నిబంధనలు అమలులోకి వచ్చాయి. చట్టంలో ముఖ్యమైన అంశాల గురించి సైబర్ క్రైమ్ గురించి వివరంగా తెలియజేశారు. చైర్మన్ రామానుజన్ స్వామి మాట్లాడుతూ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఎలా పనిచేయాలని వినియోగదారులకు అవగాహన కల్పించే పద్ధతులను వివరంగా తెలియజేశారు.

## జర్నలిస్టు సంక్షేమానికి అండగా సేవా కార్యక్రమాల్లో ఆదర్శంగా గంట్ల శ్రీనుబాబు

**- పేరు ప్రతిష్ఠలు ఆశించకుండా నిశ్శబ్దంగా సేవలు - జర్నలిస్టులు, పేదలు, విద్యార్థులకు అండగా నిలుస్తున్న సేవాభావి గంట్ల**

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సమాజంలో సేవా కార్యక్రమాలు చేయడం చాలా మందికి మాటల్లో మాత్రమే పరిమితం అవుతుంటుంది. అయితే ఆ మాటలను కార్యరూపంలో చూపిస్తూ, జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సమాజ సేవలోనూ అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తిగా గంట్ల శ్రీనుబాబు ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, అనేక సేవా సంస్థలకు గౌరవ అధ్యక్షుడిగా, పలు ఆలయాలకు గౌరవాధ్యక్షు డిగా కూడా కొనసాగుతూ సమాజానికి విశిష్ట సేవలు అందిస్తు న్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండే ఆయన, అవసరమైన సందర్భాల్లో వ్యక్తిగత నిధులతో సహాయం అందిస్తూ ఎంతో మందికి భరోసాగా నిలుస్తున్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు, ముఖ్యంగా వారి పిల్లల విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం చేయడం, అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పాత్రికేయులకు చేయూతనందించడం ద్వారా ఎన్నో కుటుంబాలకు ధైర్యం నింపుతున్నారు. అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందిస్తూ నిజమైన మిత్రుడిగా నిలుస్తున్నారు. అంతేకాకుండా ఎక్కడ అన్నదానం జరిగినా తన వంతు సహాయం అందించడం, ముస్లిం సోదరులకు నితోఫా" కార్యక్రమాల ద్వారా చేయూత ఇవ్వడం, పేద విద్యార్థులకు చదువుల కోసం వ్యక్తిగతంగా ఆర్థిక సాయం చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలిచి, ఆర్థిక సహాయం చేయడమే కాకుండా దినకార్యాల వరకు కుటుంబ సభ్యుడిలా నిలబడటం ఆయన గొప్ప మనసుకు నిదర్శనం. సొంత బంధువులే పట్టించుకోని పరిస్థితులు కనిపించే ఈ రోజుల్లో, వ్యక్తిగత నిధులతో అనేక మందిని ఆదుకుంటూ నిజమైన మానవత్వాన్ని చాటుతున్నారు. పేరు, ప్రఖ్యాతి కోసం కాకుండా సేవే ధ్యేయంగా నిశ్శబ్దంగా తన పనిని కొనసాగిస్తున్న గంట్ల శ్రీనుబాబు, వేలాది మంది అభిమానాన్ని సంపాదించుకున్నారు. సమాజానికి ఉపయోగపడే



ప్రతి కార్యక్రమంలోనూ తన వంతు బాధ్యతగా ముందుండే ఆయన వంటి వ్యక్తి జర్నలిస్టు సమాజానికి ఉండటం గొప్ప విషయమని పలువురు ప్రశంసిస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించే శక్తి భగవంతుడు ప్రసాదించాలని పాత్రికేయ మిత్రులతో పాటు అనేక మంది ఆకాంక్షిస్తున్నారు.

## కుటుంబాల వద్దే పంటల అవగాహన



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా స్వర్ణాంధ్రప2047 కార్యక్రమంలో భాగంగా ఐదు ప్రధాన దిశలలో రైతుల ఇళ్ల వద్దకే అధికారులు వెళ్లి వారికి అవగా హన కల్పించే కార్యక్రమం సామర్లకోట మండలంలో సోమవారం ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి వి మురళీధర్ ఆధ్వర్యంలో పలు సకల అధికారులు వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతుల కుటుంబాల వద్దకు వెళ్లి రైతులు చేపట్టాల్సిన ఐదు ప్రధానం అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మురళీధర్ మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రధానంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ నుంచి పూర్తి మద్దతు అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 16, 17, 18, మరియు 23, 24, 25 తేదీల్లో రైతన్న మీకోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు, ఆధు నిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై రైతులకు వివరించడం ద్వారా వారు లాభదాయక వ్యవసాయం సాధించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఏడాది భారతదేశంలో "ఎల్ నీనో" ప్రభా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో పసిఫిక్ మహాసముద్రంలో జలాలు వేడెక్కి భారతదేశంలో వేడిగాలుని వీచే అవకాశం ఉందని దానితో వాతావరణం వేడెక్కి వరుస శాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున దానికి తగిన సూచనలను రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతన్న మీకోసం పత్రికలను రైతులకు అందించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ అధికారులు, పశుసంవర్ధక శాఖ సహా, రెవెన్యూ ఇంజనీరింగ్ సహాయకులు, ప్రగతిశీల రైతులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, నీటి సంఘాలు, మార్కెట్ కమిటీ సభ్యులు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొంటారని వ్యవసాయ అధికారి మురళీధర్ తెలిపారు.

## పంచారామంలో 19 నుంచి వసంత నవరాత్రులు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పం చారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో ఈనెల 19 నుంచి 27వ తేదీ వరకు వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి బల్ల నీలకంఠం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్‌లు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉగాది పర్వదినాన ఉదయం 8:15 గంటలకు విఘ్నేశ్వర పూజ, పంచాంగ శ్రవణంతో ఈ వసంత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. 27వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో ప్రతిరోజు భీమేశ్వర స్వామికి, బాలా త్రిపుర సుందరి అమ్మవార్లకు గణపతి పూజ మహన్యాసము, ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి నవా వరణార్చన, నీరాజనం మంత్రపుష్పములు, దర్బారు సేవ, వేద స్వస్తి మహదాశీర్వచనం పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వసంత నవరాత్రుల సందర్భంగా గోత్రనామాలతో పూజలు చేయించు కునే భక్తులు ఆలయంలో రూ. 2 వందలు చెల్లించి ఈ సేవలను పొందవచ్చునన్నారు. ఈ పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ అధికారి నీలకంఠం, ఆలయ చైర్మన్ జగదీష్ మోహన్‌లు తెలిపారు.

## అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**- క్రీడలు యువతకు ఉత్సాహాన్ని, క్రమశిక్షణను ఇస్తాయి : ఎమ్మెల్యే ఆనందరావు**

**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ ప్రీమియం లీగ్ క్రికెట్ (ఎ పీఎల్)పోటీలు అమలాపురం బాలయోగి స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి స్ఫూర్తితో నిర్వహిస్తున్న (ఏపీఎల్) సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సోమవారం తొలి మ్యాచ్‌కు టాస్ వేసి బౌలింగ్ వేసి ప్రారంభించారు. సమాజంలో సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఆయన పేరుతో ఇటువంటి టోర్నమెంట్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల ద్వారా యువతలో ఐక్యత, క్రమశిక్షణ పెంపొందుతుందని ఉన్నారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదని గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని నేర్పుతాయని యువత అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ ద్వారా స్థానిక ప్రతిభను వెలికితీస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, భారీ సంఖ్యలో క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ఉస్తాద్ టీమ్‌పై ఒక్క మాటలో చెప్పిన శ్రీ లీల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా రిలీజ్‌కు రెడీగా ఉంది. మార్చి 19న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా శ్రీలీల పంచుకున్న విషయాలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఉస్తాద్ టీమ్ గురించి ఆమె చెప్పిన "మాస్" డెఫినేషన్లు ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్ ఇస్తున్నాయి. సినిమా కోసం ఆమె చేసిన త్యాగాలు, థియేటర్లలో చూడాలనుకుంటున్న సందడి గురించి శ్రీలీల ఎంతో ముచ్చటగా వివరించింది. సినిమా టీమ్ గురించి శ్రీలీల ఒక్క మాటలో వివరిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచింది. పవన్ కళ్యాణ్‌ని 'మాస్' అని, డిప్యూటీ సీఎం హోదాలో ఆయన 'మాస్ క్లాస్‌కు బాస్' అని కొనియాడింది. ఇక డైరెక్టర్ హరీష్ శంకర్‌ను 'ఫుల్ మాస్' అని, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్‌ను కూడా 'మాస్' అని చెప్పేసింది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలలో రవి గారిని 'మాస్' అని, నవీన్ గారిని 'క్లాస్‌గా కనిపించే మాస్' అని వెరైటీగా వర్ణించింది. ఇక తన తోటి హీరోయిన్ రాశీ ఖన్నాను 'క్లాస్' అని, తన గురించి మాత్రం అది టైమ్‌ని బట్టి మారుతుందని సరదాగా బదులిచ్చింది. ఇక ఈ సినిమా కోసం శ్రీలీల చాలా ప్రాజెక్టులు వదులుకుందన్న వార్తలపై ఆమె స్పష్టతనిచ్చింది. అవును, ఇది నిజమే అని చెబుతూ.. 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ కోసం అప్పటికే కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించడం వల్ల, ఈ ప్రాజెక్ట్ కంప్లీట్ అయ్యే వరకు వేరే సినిమాలకు కమిట్ అవ్వకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. పవన్ కళ్యాణ్ సినిమా కోసం ఆమె తీసుకున్న ఈ నిర్ణయం చూస్తుంటే, ఈ మూవీలో ఆమె పాత్ర ఎంత ప్రాధాన్యత కలిగి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. శ్రీలీల ఈ సినిమాను ఖచ్చితంగా మాస్ థియేటర్లోనే చూడాలని కోరుకుంటోంది. తన మొదటి సినిమా 'పెళ్లి సందడి' రిలీజ్ అప్పుడు ఫ్యాన్స్ థియేటర్లో ఎగరేసిన కాగితపు ముక్కలను కొన్నింటిని మెమొరీగా దాచుకుందట. ఇప్పుడు 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకు కూడా ఫ్యాన్స్ చేసే రచ్చను చూస్తూ, ఆ పేపర్లను జ్ఞాపకంగా దాచుకోవాలని ఆమె అనుకుంటున్నట్టు తెలిపింది. ఇక పవన్ కళ్యాణ్ వింటేజ్ మాస్ అవతార్ చూడటానికి ఆమె కూడా ఒక సామాన్య అభిమానిలా ఎదురుచూస్తున్నట్లు వెల్లడించింది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ భారీ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం మరో ప్రధాన బలం. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్‌లో 'ఉస్తాద్' సృష్టిస్తున్న రికార్డులు చూస్తుంటే, బాక్సాఫీస్ వద్ద పవన్ కళ్యాణ్ వేట మొదలైనట్టే కనిపిస్తోంది. మరికొన్ని గంటల్లో వెండితెరపై ఈ మాస్ జాతర మొదలు కానుంది. ఉగాది కానుకగా రాబోతున్న ఈ చిత్రం పవన్ అభిమానులకు పండగ ముందే తెచ్చేలా ఉంది.

# లేటెస్ట్ అవుట్ ఫిట్.. ఉస్తాద్ ఈవెంట్‌లో స్పెషల్ అట్రాక్షన్!




మనం సినిమాలో కామియో పాత్ర పోషించి.. అలా వచ్చి ఇలా మెరిసిన రాశి ఖన్నా ఊహలు గుసగుసలాడే చిత్రంలో శ్రీ సాయి శిరీష ప్రభావతి అలియాస్ ప్రభ క్యారెక్టర్ లో మెరిసి అందరి దృష్టిని ఆకట్టుకుంది. సింపుల్ స్మైల్ తో మెస్మరైజ్ చేసిన ఈ సొట్ట బుగ్గల సుందరి మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత జోరు, జిల్, శివ , బెంగాల్ టైగర్, సుప్రీం, హైపర్, జై లవకుశ, రాజా ది గ్రేట్ అంటూ పలు చిత్రాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్న రాశి ఖన్నా 2017లో తొలిసారి విలన్ అనే మలయాళం చిత్రంలో నటించి మలయాళ సినీ పరిశ్రమకు పరిచయమైంది. ఉస్తాద్ తో అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్న రాశి ఖన్నా.. మళ్లీ తెలుగులో అవకాశాలు అందుకుంటూ ఆక్సిజన్, టచ్ చేసి చూడు, తొలిప్రేమ, శ్రీనివాస కళ్యాణం ఇలా పలు చిత్రాలు చేసిన రాశిఖన్నా చివరిగా 2022లో వచ్చిన థాంక్యూ సినిమా తర్వాత మళ్లీ కనిపించలేదు.

ఇక తమిళ్, హిందీ చిత్రాలలోనే నటిస్తూ బిజీగా మారిన.. ఈమె మళ్లీ 2025లో సిద్దు జొన్నల గడ్డ హీరోగా వచ్చిన తెలుసు కదా అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా పెద్దగా ఫలితాన్ని ఇవ్వలేదు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో ప్రేక్షకు లను మాయ చేయడానికి సిద్ధమయ్యింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ కాంబినే షన్లో వస్తున్న ఈ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో మరో హీరోయిన్ శ్రీ లీలతోపాటు నటిస్తోంది. పుత్తడి బొమ్మల ఈవెంట్‌కే స్పెషల్ అట్రాక్షన్.. మార్చి 19వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఆ ఈవెంట్లో శ్రీ లీలతో పాటు రాశి ఖన్నా కూడా సందడి చేశారు. ముఖ్యంగా తన గ్లామర్ టచ్ తో ఉస్తాద్ ఈవెంట్లో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది రాశిఖన్నా. హెవీ ఎంబ్రాయిడరీతో డిజైన్ చేసిన లెహంగాను ధరించి.. అందుకు తగ్గట్టుగా జువెలరీతో మరిం తగా ఆకట్టుకుంది. ఇకపోతే నైట్ ఈవెంట్లో తన దుస్తులతో ఈవెంట్‌కే స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిందని చెప్పవచ్చు. లెహంగాను చేతులతో పట్టుకొని.. స్టేజ్ పైకి అడుగులు వేస్తూ పదహారణాల తెలుగమ్మాయిలా అందరి దృష్టిని ఆకర్షించింది రాశి ఖన్నా. ఇక ఆ ఫోటోలను ఇప్పుడు తాజాగా తన ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు సైతం ఫిదా అవుతున్నారు.

సింపుల్ స్మైల్‌తో తన గ్లామర్ టచ్‌తో ఈవెంట్‌కే కొత్త అందాన్ని తీసుకొచ్చింది ఈ లేడీ బ్యూటీ. మరొకవైపు ఈ సినిమా ప్రమోషన్స్‌లో జోరుగా పాల్గొంటుంది. రాశిఖన్నా.. ఈ సినిమా కథ వినకుండానే కేవలం పవన్ కళ్యాణ్ కోసం ఓకే చేశానని చెప్పిన ఈమె.. తెలుగు ఇండస్ట్రీలో అలాంటి అవకాశం మరి ఎవరికి ఇస్తారు అని అడగగా.. వెంటనే మహేష్ బాబు అని చెప్పేసింది.

# స్పెషల్ సాంగ్స్.. చిత్ర యూనిట్‌కి వాటితో పని లేదా?



భారతీయ సినిమాలో బాలీవుడ్ ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటుందని చెబుతుంటారు. కానీ, కమర్షియల్ సినిమాల పేరుతో వస్తున్న కొన్ని పాటలు మాత్రం వివాదాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయి. తాజాగా 'కెడి: ది డెవిల్' సినిమాలోని ఒక స్పెషల్ సాంగ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నోరా ఫతేహి డాన్స్ చేసిన ఈ పాటలోని లిరిక్స్ అత్యంత అసభ్యకరంగా ఉన్నాయంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. సినిమా ప్రమోషన్ కోసం మేకర్స్ తీసుకున్న ఈ దారి ఇప్పుడు వారికే ఇబ్బందిగా మారింది. ఆ వివరాలు చూద్దాం.. వివాదాస్పద సాహిత్యం – నెటిజన్ల ఆగ్రహం: ధ్రువ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'కెడి: ది డెవిల్'. ఈ సినిమాలోని ఒక ప్రత్యేక గీతంలో నోరా ఫతేహి తన డాన్స్‌తో ఆకట్టుకున్నప్పటికీ, రకీబ్ ఆలం అందించిన సాహిత్యం మాత్రం వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ముఖ్యంగా ఆ పాటలోని కొన్ని లైన్లు వింటుంటే అవి డబుల్ మీనింగ్ కంటే ఎక్కువగా, పచ్చి బూతులా ఉన్నాయని నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. సోషల్ మీడియాలో ఈ పాట క్లిప్పింగ్స్ వైరల్ అవుతుండటంతో, ఇలాంటి పాటలు సమాజంపై, ముఖ్యంగా పిల్లలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంక్షోభంలో నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్స్ ప్రస్తుతం పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. మెగాస్టార్ చిరంజీవి–బాబీ సినిమా, యశ్ 'టాక్సిక్' వంటి భారీ ప్రాజెక్టులు ఈ బ్యానర్ నుంచే రాబోతున్నాయి. అయితే, ఈ సంస్థ నిర్మిస్తున్న 'జన నాయకుడు' విడుదల ఆలస్యం కావడం, వడ్డీల భారం పెరగడం వంటి సమస్యలు ఉన్నాయని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. ఇలాంటి సమయంలో 'కెడి: ది డెవిల్' సినిమాపై భారీ ఆశలు పెట్టుకోగా, విడుదలైన మొదటి పాటే వివాదంలో చిక్కుకోవడం నిర్మాతలకు మింగుడు పడటం లేదు. ఇక వివాదం వల్ల పబ్లిసిటీ వస్తుందని భావించినా, అది నెగటివ్ టాక్‌గా మారడం గమనార్హం. ప్రమోషన్ వ్యూహం బెడిసికొట్టిందా?: ఇక సాధారణంగా సినిమాల్లో ఐటెం సాంగ్స్ లేదా స్పెషల్ సాంగ్స్ పెట్టేది మాస్ ప్రేక్షకులను ఆకట్టుకోవడానికే. కానీ ఈ సినిమా విషయంలో ఆ ప్లాన్ పూర్తిగా రివర్స్ అయ్యింది. రకీబ్ ఆలం రాసిన లిరిక్స్‌లో ఎక్కువగాడబుల్ మీనింగ్స్ ఉన్నాయని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ప్రమోషన్ కోసం గ్లామర్ మరియు వివాదాస్పద సాహిత్యాన్ని నమ్ముకున్న చిత్ర యూనిట్‌కు నెటిజన్ల నుంచి ఊహించని వ్యతిరేకత ఎదురైంది. సినిమాపై ఉన్న క్రేజ్‌ను ఇలాంటి వివాదాలు దెబ్బతీసే అవకాశం ఉంది. కన్నడ యాక్షన్ స్టార్ ధ్రువ సర్జాకు ఈ సినిమా విజయం ఎంతో అవసరం. ఆయన గత చిత్రం 'మార్టిన్' బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలం కావడంతో, ఆ ప్రభావం ఈ సినిమా బిజినెస్‌పై పడే అవకాశం ఉందని బెంగళూరు సినీ వర్గాలు భావిస్తున్నాయి. మూడు సంవత్సరాలుగా శ్రమించి తీసిన ఈ యాక్షన్ డ్రామాను వేసవిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# ఫాంటసీ కామెడీతో వస్తున్న రాకాస.. బాక్సాఫీస వద్ద క్రేజీ డీల్




మెగా కూతురు నిహారిక కొణిదెల నిర్మాతగా తన రెండో సినిమా 'రాకాస'తో బాక్సాఫీస్ వద్ద సౌండ్ చేసేలా కనిపిస్తున్నారు. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను ప్రముఖ సంస్థ శ్రీ లక్ష్మీ నరసింహ మూవీ మేకర్స్ భారీ ధరకు దక్కించుకుంది. ఏప్రిల్ 3న విడుదల కాబోతున్న ఈ ఫాంటసీ కామెడీ చిత్రంపై ఇండస్ట్రీలో మంచి పాజిటివ్ బజ్ ఉండటంతో, డిస్ట్రిబ్యూటర్లు పోటీ పడి మరీ హక్కులను కొనుగోలు చేశారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, ఓవర్సీస్‌లో కూడా సుమారు 350కి పైగా స్క్రీన్లలో ఈ సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై జీ స్టూడియోస్‌తో కలిసి ఈ ప్రాజెక్టును నిర్మించారు. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, గ్లింప్స్ సోషల్ మీడియాలో మిలియన్ల వ్యూస్ సాధించి సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి. ముఖ్యంగా 'మ్యాడ్' సినిమాలతో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న సంగీత్ శోభన్, ఈ సినిమాలో తన మార్కు కామెడీతో అలరించబోతున్నాడని ప్రమోషన్లు చూస్తుంటే అర్థమవుతోంది. సినిమా విడుదలకు ముందే డిజిటల్ ఆడియో హక్కుల విషయంలో కూడా 'రాకాస' సత్తా చాటింది.

ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా, ఆడియో హక్కులను సరిగమ మ్యూజిక్ దక్కించుకుంది. అనుదీప్ దేవ్ అందించిన పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. 'రపప్ప', 'పదే పదే' వంటి సాంగ్స్ యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌తో దూసుకుపోతున్నాయి. సంగీతపరంగా సినిమాకు మంచి ఆదరణ లభించడం బిజినెస్ పరంగా చిత్రానికి పెద్ద ప్లస్ పాయింట్ అయ్యింది. వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి వంటి భారీ తారాగణం ఉండటం వల్ల వినోదానికి ఎక్కడా లోటుండదని తెలుస్తోంది. హారర్, ఫాంటసీ అంశాలను కామెడీకి జోడించి దర్శకురాలు మానస శర్మ ఈ కథను కొత్తగా తెరకెక్కించారు. ఏప్రిల్ 2వ తేదీనే అమెరికా, యూకే వంటి దేశాల్లో ప్రీమియర్లు పడబోతున్నాయి.

# అంగరంగ వైభవంగా వర్కింగ్ జర్నలిస్టుల ఉగాది సంబరాలు

## - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు - మహిళలకు చీరలు, పిల్లలకు బహుమతులు పంచాంగాలు పంపిణీ - అల్పాహారం నుంచి విందు భోజనాలు వరకు పసందు

**విశాఖ: పూర్ణమార్కెట్, (రాజధాని వార్తలు):** సమాజానికి నిరంతరం సేవలందిస్తున్న జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులని ప్రముఖ పారిశ్రామికవేత్త చలమాజీ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మట్టపల్లి విశ్వేశ్వరరావు మట్టపల్లి హనుమంతరావు సత్యనారాయ ణలు కొనియాడారు. ఆదివారం పూర్ణ మార్కెట్ సమీపంలో ఉన్న క్రాంతి థియేటర్‌లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ బ్రాడ్ కాస్ట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో పరాభవనామ ఉగాది సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన అనేక కార్యక్రమాలు పాత్రికేయులు వారి కుటుంబ సభ్యుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మట్టపల్లి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ రానున్న పరాభవ నామ సంవత్సర ఉగాది జర్నలిస్టుల కుటుం బాల్లో ఆనందం తీసుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజానికి నిరంతరం తాజా వార్తలు అందించాలనే ప్రయ త్నంలో జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడికి గురి అవుతూ తీరిక లేకుండా ఉంటారని అటువంటి వారికి ఆటవిడుపుగా పండుగలు నిర్వహించడం హర్షనీయ మన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే జర్నలిస్టుల కుటుంబాలతో కలసి ఉగాది సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల





స్థలాలు, వృద్ధులైన జర్నలిస్టులకు పెన్షన్లు, హెల్త్ కార్డులు, అవసాన దశలో ఉన్న జర్నలిస్టులకు వృద్ధాశ్రమం ఏర్పాటు తదితర దీర్ఘ కాల పెండింగ్ సమస్యల సాధన కొరకు ఫెడరేషన్ తరపున అలుపెరగని పోరాటం చేస్తున్నా మన్నారు. ఇటీవల విజయవాడ నగరంలో రాష్ట్రంలోని జర్నలిస్టులంతా పెద్ద ఎత్తున శాంతియుత ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పెద్దలను కలిశామన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు మంచి పరిష్కారం సాధిస్తామనే నమ్మకం, విశ్వాసం తమకు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎపిడబ్లుజెఎఫ్ విశాఖ నగర అధ్యక్షుడు పి.నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘానికి సుదీర్ఘ కాలం పాటు నాయకత్వం వహిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతుగా కృషి చేయడం ఆనందంగా ఉందన్నారు.

**పరాభవ నామ సంవత్సరంలో అన్ని మంగళకర రోజులు**

తొలుత పంచాంగ శ్రవణం చేసిన బ్రహ్మశ్రీ పూడిపెద్ది క్రిష్ణ కిరణ్ శర్మ మాట్లాడుతూ రానున్న పరాభవ నామ సంవత్సరంలో అంత మంగళకరంగా ఉంటుందన్నారు. గురు శక్తి 12 రాశుల వారికి అనుకూలంగా ఉందని ఏళ్ళ నాటి శని ఉన్న వారికి సైతం జూన్ 21 తర్వాత మరింత మంచి రోజులు వస్తాయన్నారు. వర్షాలు బాగా కురిసి రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు ముగిసి శాంతి నెల కొంటుందన్నారు. పేరుకు తగ్గట్లు ఉండదని రానున్న నూతన సంవత్సరం అందరికీ శుభాలు నింపుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో వి.మౌనిక పట్నాయక్ నేతృత్వంలోని నృత్య భారతి డ్యాన్స్ అకాడమీ డ్యాన్స్ కళాకారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూ తులను అలరించాయి. అనంతరం ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో తొలుత పంచాంగ ఆవిష్కరణ చేయగా మహిళలందరికీ చీరలు పంపిణీ చేశారు.

అలాగే పిల్లలకు అందమైన బహుమ తులు పెద్దవారికి పంచాంగాలు అందజేయడం జరిగింది. ఈ ఉగాది సంబరాల్లో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఏపీడబ్ల్యూజేఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్, ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి.రవికుమార్, పితాని సూర్య ప్రసాద్,ఉపాధ్యక్షులు బి.శివప్రసాద్, ఎన్.రామకృష్ణ, కృష్ణ పాత్రో జాయింట్ సెక్రటరీలు రవిశంకర్, మధురవాడ ఆనంద్, నాయుడు,నగేష్ బాబు, పక్కి వేణుగోపాల్, కిషోర్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్,దేవ త్రినాథ్, అంబటి శేషు, ఏపీ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాసరావు, ఇతర ప్రతినిధులు ఎన్ అరుణ్ భాస్కర్ (హరి), జగన్నాధం, బొబ్బర ప్రసాద్, రాజశేఖర్, కోస్తా మిర్రర్ ప్రసాద్, ఎంవి. రాజశేఖర్, నవతరం రవి శంకర్‌తో పాటు భారీగా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జీవీఎంసీలో ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు

## - పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దాం : నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలు మరువలేనవని చరిత్రలో ఎన్నటికీ నిలిచి ఉ ంటాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొ న్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి రమణమూర్తి, పి.నల్లనయ్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహా నాయకుడు అమరజీవి పొట్టి శ్రీరాములని కొనియాడారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస మార్గాలను ఎంచుకొని హరిజనోద్ధరణ ఆశయ సాధన కొరకు జీవితాంతం కృషి చేశారని, భాషాపరంగా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం అవసరమని అందుకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను ఆంధ్ర రాష్ట్ర కోసం అర్పించారని తెలిపారు. ఆయన చేసిన కృషికి చిహ్నంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతిలో 6.8 ఎకరాలలో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని నేడు ప్రారంభించారని తెలిపారు. ఈ కాంస్య విగ్రహ ఆవిష్కరించడం తెలుగువారి ఆత్మగౌరవానికి, నిరంతర స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి.విజయ భారతి, సిసిపి ఏ ప్రభాకర్ రావు, డిసిఆర్ శ్రీనివాసరావు, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, కార్యదర్శి బివి రమణ, ఎగ్జామ్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, హార్టికల్చర్ అధికారి వాసుకి, ఇంచార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, సిటీ వెటర్నరీ ఆఫీసర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల చేతిలోనే ప్రభుత్వ సేవలు : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి







**విజయనగరం, (రాజధాని వార్తలు):** వాట్సాప్ గవర్నెన్స్, మన మిత్ర యాప్‌ల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ అయ్యాయని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వం పేరుతో ప్రజలకు సుమారు 300 రకాల ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం రూపొందించిన వాట్సాప్ డిస్ప్లే స్కానర్ స్టాండ్‌ను కలెక్టరేట్ పోర్టికో వద్ద ఏర్పాటు చేసారు. దీనిని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ స్టాండ్లోని స్కానర్‌ను స్కాన్ చేయడం ద్వారా ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్‌లో ప్రత్యక్షం అవుతా యని చెప్పారు. అలాగే నేరుగా 9552300009 వాట్సాప్ నెంబర్‌ను సేవ్ చేసుకోవడం ద్వారా కూడా ఈ సేవలన్నిటినీ పొందవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ వాట్సాప్ డిస్‌ప్లే స్కానర్ స్టాండ్లను అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజలకు అందు బాటులో ఉంచి, ప్రభుత్వ సేవలపై అవగాహన కల్పించాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏ.డి పి.గోవిం దరాజులను కలెక్టర్ ఆదేశించారు.

# బిర్యానీ, పులావ్ షాపుల మీద ఆహార భద్రతాధికారుల తనిఖీలు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగరంలోని జీవీ ఎంసీ కార్యాలయం అవుట్ గేట్‌కు ఎదురుగా ఉన్న 4 ఎఎం బిర్యానీ, కాకినాడవారి కోడి పులావ్, ఫుడీ మామ బిర్యానీ, స్పైసి బిర్యానీ పాయింట్స్‌లో ఆహార భద్రతాధికారులు ఆకస్మిక తనిఖీ చేసి అక్కడి శ్యాంపిల్స్ ను సేకరించారు. ఆయా షాపుల్లో అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారీ చేస్తున్నట్లు గుర్తిం చామని విశాఖ నగర అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కల్యాణ చక్రవర్తి తెలిపారు. అక్కడ పరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేయాలని ఆయా షాపుల యజమానులకు నోటీస్ లను జారీ చేశామన్నారు. ఫుడ్ హ్యాండలర్స్ మాస్క్, కాప్, ఏప్రాన్ తదితరమైనవి ధరించాలని, వారికి ఫిజికల్ ఫిట్ నెస్ సర్టిఫికెట్ కరెక్ట్‌గా ఉండాలని, ఫ్లోర్స్ అండ్ వాల్స్ సీలింగ్, గార్బేజ్ సక్రమం గా నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. చికెన్ బిర్యానీ, చికెన్ ఫ్రై, చికెన్ కర్రీ, మటన్ బిర్యానీ, వేపుళ్లు, వాటికి వాడే నూనె తదితర 14 రకాల శ్యాంపిల్స్ సేకరించి వాటి అనాలిసిస్ నిమిత్తం ఫుడ్ ల్యాబ్ కి పంపామన్నారు. వాటి రిపోర్ట్ ల ఆధారంగా ఎఫ్ఎస్ఎస్ఎఐ యాక్ట్ ప్రకారం సంబంధిత వ్యాపారులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో ఆహార భద్రతాధికారులు జి.వి.అప్పారావు, సతీష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు 126వ జయంతి వేడుకలు



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన మహనీయుడు, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 126వ జయంతి వేడుకలు సోమవారం బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ అధికారి ఇ.అప్పన్న ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా స్టేట్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిసి నాగవంశం నాయకులు హనుమంతు శంకర్రావు పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, దీప ప్రజ్వలన చేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 56 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన శ్రీరాములు గారి త్యాగం వెలకట్టలేనిదని, తెలుగు జాతి ఉన్నంత కాలం ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి, అధికారులు మరియు మన్యం జిల్లాకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. త్యాగధనుల ఆశయాలను స్మరిం చుకుంటూ, వారి మార్గంలో నడవడం మనందరి బాధ్యత అని అధికారులు మరియు నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిడిపి యువ నాయకులు బండారు సంజీవ్



**ఆలమూరు, (రాజధాని వార్తలు):** ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామంలో సయ్యద్ ఆసమ్ వల్లి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు బండారు సంజీవ్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వ రరావు, చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివా సరావు చౌదరి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు, నామాల వెంకటేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ కేతా రాంబాబు, టిడిపి నాయ కులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సరఫరా : తహశీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలంలో ఎల్పిజి సిలిండర్ల సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని, అలాగే వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా పంపిణీ చేయ డంతో పాటు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయడం జరుగుతుందని, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె తెలుపుతూ గ్యాస్ కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మండలం లో 65,715 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, వాటిని బుక్ చేసుకున్న వినియోగదారులకు బుకింగ్ ప్రకారం సరఫరా చేయడం జరుగు తుందని, ప్రతీరోజు ఉదయం, సాయంత్రం గ్యాస్ స్టాక్పై నిరంతర నిఘా ఉండడంతో పాటు, ఏ రోజు ఎన్ని పంపిణీ చేశారన్న వివరాలు తహశీల్దార్ కార్యాలయానికి అందజేయడం జరుగుతుం దని, పట్టణంలో గల నాలుగు గ్యాస్ ఏజెన్సీలపై రెవెన్యూ అధికా రులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, కావున గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాధా రణ స్థాయి కంటే బుకింగ్లు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, మొదట నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత క్రమంలో సరఫరా



జరుగుతాయని, అవసరానికి మించి బుకింగ్ చేయవద్దని గ్యాస్ వినియోగదారులకు తహశీల్దార్ సూచించారు.

# పి.జి.ఆర్.ఎస్., రెవెన్యు క్లినిక్కు విశేష స్పందన

## - 233 వినతుల స్వీకరణ - అత్యధికంగా రెవెన్యుకు సంబంధించి 130 వినతులు - రెవెన్యూ సమస్యలపై వినతులను సకాలంలో పరిష్కరించాలి - వినతులు పరిష్కారంలో వేగం పెంచాలని, ఆలసత్యం వహిస్తే సహించేది లేదని అధికారులను ఆదేశించిన జిల్లా కలక్టరు ఎస్ రాం సుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** కలెక్టరేట్ ఆడిటో రియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' పి జి ఆర్ ఎస్మరియు 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తున్నది. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలి వచ్చి తమ సమస్యలపై వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేసారు. రెవెన్యూ వినతులపై ఫోకస్: అందిన మొత్తం 233 వినతుల్లో అత్యధికంగా 130 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగం పెంచాలని, వినతులు పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేది లేదని అధికారులను జిల్లా కలక్టరు ఎస్ రాం సుందరరెడ్డి ఆదేశించారు. వినతులపై సత్వర చర్యలు చేపట్టాలని, రెవెన్యూ సమస్యలు, సర్వే సమస్యలు తదితర వినతులను సకాలంలో పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. శాఖల వారీగా వచ్చిన వినతులు: రెవెన్యూ: 130, డిఆర్డిఎ-13, పంచాయతీ రాజ్: 20, మున్సిపల్-9, విద్యుత్ శాఖ-7, హౌసింగు-3, డి.సి.హెచ్.ఎస్.-1, గ్రామ సచివాలయ శాఖ-6, విద్య శాఖ-2, ఇతర శాఖలు-42 వినతులు వచ్చాయి. పి.జి.ఆర్.ఎస్.పై డిజిటల్ పర్యవేక్షణ: 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వారం పి.జి.ఆర్.ఎస్ పురోగతిపై స్వయంగా సమీక్షిస్తున్నారని ఆయన తెలిపారు.

సంబంధిత శాఖల అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు.

పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. ఆర్జిదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. జిల్లా యంత్రాగం జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూకి సంబంధించిన వినతులు, అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలు, రైతుల వినతులపై ఆరా తీసి వెను వెంటనే పరిష్కరి స్తున్నందున ప్రజలు, రైతుల నుండి విశేష స్పందన లభిస్తున్నది. రెవెన్యు వినతులను సత్వరం పరిష్కారిస్తున్నందున ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యు క్లినిక్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కళా వతి, సి.పి.ఒ. బాలజి, విజయనగరం, చీపురుపలి, బొబ్బిలి ఆర్.డి.ఓ లు, జిల్లా సర్వే శాఖ ఎ.డి. ఆర్.విజయకుమార్, డిఆర్డిఎ పిడి శ్రీనివాస్ పాణి, హౌసింగు పిడి మురళీధర్, మైక్రో ఇరిగెషను పిడి లక్ష్మీనారాయణ, జెడ్పీ సిఇఒ సత్యనారాయణ, మార్క్ పెడ్ మేనేజరు డి.వెంకటేశ్వరరావు, డి.ఎం.హెచ్.ఒ. డా.జీవనరాణి, కలక్టరేటు పరిపాలనాధికారి దేవి ప్రసాద్, జిల్లా పరిషత్ సిఇఒ బి.వి.సత్యనారాయణ, జిల్లా అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులు : జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి




**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్వర్గీయ పొట్టి శ్రీరాములు 125 వ జయంతి ఉత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ రాం సుందర్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు సి.పీ.ఓ బాలాజీ, ఆర్య వైశ్య సంఘం సభ్యులు రవ్వ శ్రీనివాస్, బండారు చంద్రశేఖర్, ఎస్విఎన్ శివ, కాపుగంటి ప్రకాష్, చెరుకూరి నాగార్జున, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు


### - తెలుగుజాతి ఉన్నంతకాలం తెలుగు వారి హృదయాల్లో పొట్టి శ్రీరాములు స్థానం సుస్థిరం - అమరజీవి పొట్టి శ్రీరాములుకి నివాళులర్పించిన మంత్రి కొండపల్లి



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** తెలుగు జాతి చరిత్రలో మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, తెలుగువారి ప్రత్యేక రాష్ట్రం (ఆంధ్ర రాష్ట్రం) కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగువారి హృదయాల్లో పొట్టి శ్రీరాములు స్థానం సుస్థిరం అని రాష్ట్ర ఎం.ఎస్.ఎం. ఈ, సర్ఫ్, ఎన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన గజపతినగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండపల్లి, పొట్టి శ్రీరాములు త్యాగాన్ని, ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం 58 రోజులు ఆయన చేసిన ఆమరణ నిరాహార దీక్షను స్మరించుకున్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణం పోసి, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత పొట్టి శ్రీరాములుదే అని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, జనసేన రాష్ట్ర పిఎసి సభ్యురాలు, మాజీ మంత్రి పడాల అరుణ, జడ్పిటిసి గార తవుడు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్, గంట్యాడ మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కరరావు, కొల్లా సాంబమూర్తి, పూసర్ల మోహన్, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలమూరు పోలీస్ స్టేషన్ను సందర్శించి రికార్డులు పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా

### - నూకాంబిక అమ్మవారి జాతరకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా సోమవారం సాయంత్రం ఆలమూరు పోలీస్ స్టేషన్ను సందర్శించి స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పనితీరును సమీక్షిస్తూ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం చింతలూరు నూకాంబిక అమ్మవారి జాతర సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. జాతరకు భారీగా భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపా యాలు, భక్తుల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో ఆలమూరు ఎస్ఐ జి నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేసి జాతర నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖకు చెందిన ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

# పొరుగు జిల్లాలకంటే భిన్నంగా నాణ్యమైన జర్నలిజం ఉండాలి

### - జర్నలిస్టులకు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి హితవు



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం మన్యం జిల్లాలో జర్నలిజం నాణ్యతను పెంచేలా వార్తలు ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన ఈ జిల్లాకు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని, పొరుగు జిల్లాల కంటే భిన్నంగా, నాణ్యమైన జర్నలిజం ఉండాలని ఆకాంక్షించారు. నెగటివ్ వార్తలకు ప్రాధాన్యత ఇవ్వడం కంటే, వ్యవస్థను మెరుగు పరిచేలా మరియు ప్రజలకు ఉపయోగపడేలా వార్తా కథనాలు ఉండాలని సూచించారు. జిల్లా మీడియా అక్రిడేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మంజూరు చేసిన 196 కార్డులను కలెక్టర్ మీడియా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, హ్యూమన్ ఇంట్రెస్ట్ స్టోరీస్ మరియు ప్రభుత్వ కార్యక్రమాలపై దృష్టి సారించి మంచి వార్తలను అందించాలని కోరారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నాయో, అదే రీతిలో జర్నలిజం మరియు సమాచార శాఖ కూడా ఎదగాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ఏవైనా లోపాలు జరిగినప్పుడు లేదా నెగిటివ్ వార్తలు వచ్చినప్పుడు, సంబంధిత అధికారి వివరణను తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. కేవలం ఆఫీసర్ వెర్షన్తోనే వార్తను రాస్తే అది సమగ్రంగా ఉంటుందని హితవు పలికారు. మంచి పనులు జరిగినప్పుడు వాటిని ప్రజలకు తెలిసేలా సానుకూల దృక్పథంతో రాయడం ముఖ్యమని, పత్రికా ప్రకటనలు రాసే వారికి, రిపోర్టర్లకు జర్నలిజం సూత్రాలపై ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అసోసియేషన్లను కోరారు. ప్రస్తుతం చాలా మందికి తప్పులను సరిదిద్దుకునే సరైన విధానం తెలియకపోవడం వల్ల పాత పద్ధతుల్లోనే వార్తలు పంపిస్తున్నారని, శిక్షణ తరగతులు నిర్వహించడం వలన వృత్తిపరమైన నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. తప్పులను సరిదిద్దడానికి మరియు ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవడానికి ఒక వాట్సాప్ గ్రూప్ లేదా ఫోరమ్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో ఎవరైనా తప్పులు చేస్తే, ఇతరులు వాటిని సరిదిద్దడం ద్వారా అందరికీ అవగాహన వస్తుందని వివరించారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిజం పట్ల ప్రత్యేక దృష్టి సారించి, సమాజంలో ఉండే లోపాలను ఎత్తిచూపాలని, సమస్యకు పరిష్కారం లభించేలా జర్నలిస్టులు ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. బాలమన్ సింగ్, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఎం.గజపతిరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జి.వి.రవికుమార్, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ.25,365 శ్రీ ఆంజనేయస్వామి హుండీల ఆదాయం



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం, వాలు తిమ్మాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి బిక్కిన వెంకటరాయ చౌదరి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి వెంకట రాయ చౌదరి తెలుపుతూ ది.19-3-2025 నుండి 16-3-2026 వరకు (11 నెలల 25 రోజులకు గాను) రూ. 25, 365/- హుండీల ద్వారా ఆదాయం సమకూరినట్లు ఇఓ తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి కె.వి.వి. వేణుగోపాల్ (ఇఓ గ్రూప్ టెంపుల్స్, కాజులూరు), దేవస్థాన అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది విక్కిన నాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సైసం సాల్మన్ రాజు, గ్రామ నాయకులు బచ్చల రాజు, తదితరులు పాల్గొన్నారు.

**RAJADHANI CLASSIFIEDS Ad. Call**
**9440662699, rajadhanivartalu.com**

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699

# త్యాగధనుడు, నిత్యస్మరణీయుడు పొట్టి శ్రీరాములు



**విజయనగరం, (రాజధాని వార్తలు):** తెలుగు వారి ఔన్నత్యానికి ప్రతీక, త్యాగధనుడు, పొట్టి శ్రీరాములు నిత్య స్మరణీయుడని మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కె వెంకటలక్ష్మీపతిరాజు పేర్కొన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో కోటలో గల మోతీమహల్‌లో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు వంటి నిస్వార్థపరులైన దేశభక్తులు పది, పన్నెండుమంది తన అనుచరులుగా ఉంటే స్వరాజ్యాన్ని ఏనాడో సాధించి ఉండేవాణ్ణి అని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను ప్రస్తావించారు. తన ప్రాణాన్ని తృణప్రాయంగా త్యజించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు పట్టుదలను, కార్యదీక్షను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముందుగా మహారాజా అటానమస్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం సాంబశివరావు జ్యోతి ప్రజ్వలనం చేసి మాట్లాడుతూ స్వార్థ రాహిత్యం, పట్టుదల, నిరాడంబరత, మొక్కవోని నమ్మకం, ఆగని పరిశ్రమ, సూక్ష్మమైన బుద్ధి వంటి అంశాలు పొట్టి శ్రీరాములు నుండి నేటి యువత అలవరుచుకోవాలని అన్నారు. సమితి అధ్యక్షులు గురుప్రసాద్ మాట్లాడుతూ పురాణాలలో మనం విన్న దధీచి, శిబి చక్రవర్తి కంటే పొట్టి శ్రీరాములు గొప్పవాడని, త్యాగనిరతికి ప్రతీకగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు, పొట్టి శ్రీరాములు జీవితవిశేషాలపై ప్రత్యేకంగా పేపర్ ప్రెజెంటేషన్ విద్యార్థులకు పతకాలను, బహుమతులను, ప్రశంసాపత్రాలను ప్రదానం చేసారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. సుమారు 110 మంది విద్యార్థులు చేసిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమంచి సుబ్బారావు, వనితావాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు సుభద్రాదేవి, లక్ష్మీ రామదాసు, దాసరి పద్మ, సమైక్య భారతి సమన్వయర్త కన్నయ్య, అధ్యక్షులు సత్యనారాయణ, ధవళ సర్వేశ్వరరావు, కాగుపాటి నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల తెలుగు విభాగం అధిపతి డాక్టర్ ఎన్ సూర్యకాంతి సమన్వయ కర్తగా వ్యవహరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి కావాలి

## - ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా కావాలని, ఆ దిశగా జిల్లా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి పిలుపు నిచ్చారు. ప్రజల ఏ నమ్మకంతో కలెక్టర్ కార్యాలయానికి వస్తారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ మందిరంలో పాల్గొని 110 మంది అర్జీదారుల నుండి వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఇందులో రెవిన్యూ శాఖకు చెందినవి 40 కాగా, ఇతర సమస్యలపై 70 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసమే ఆయా మండలాలలో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, స్థానిక సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ప్రజలు మనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పిజిఆర్ఎస్‌కు వచ్చే ఫిర్యాదులు చాలా సున్నితమైనవని వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు చురుగ్గా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని పేర్కొన్నారు. అర్జీదారుని సమస్య పూర్తిగా పరిష్కారమైందా లేదా అనేది ఫీల్డ్ విజిట్ చేసి ధృవీకరించాలన్నారు. పిజిఆర్ఎస్ పోర్టల్ ద్వారా ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును నిర్ణీత సమయంలోగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేసినా, నిర్లక్ష్యం చూపిన అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అమరజీవికి ఘన నివాళులు - పొట్టి శ్రీరాములు సేవలు అజరామరం

## - ఆఖరి శ్వాస వరకు ప్రజల కోసమే పరితపించిన వ్యక్తి - 125 వ జయంతి సందర్భంగ ఘనంగా నివాళులర్పించిన గంట్ల



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** తన ఆఖరి శ్వాస వరకు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం పాటుపడిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలుగు వారి గుండెల్లో ఆయన చిరస్మరణీయులుగా నిలిచిపోయారని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో గంట్ల శ్రీనుబాబు పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని కోరుకోవడంతోపాటు అది సాధించే వరకు శ్రీరాములు తన నిరంతర ప్రయత్నం కొనసాగించి మహోన్నత వ్యక్తిగా నిలిచిపోయారని అభివర్ణించారు. అటువంటి మహోన్నతమైన ఆశయాలు కలిగిన పొట్టి శ్రీరాములు విగ్రహం అమరావతిలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

# శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం - యువ నాయకుడు మనోజ్ రెడ్డి



**అనపర్తి, (రాజధాని వార్తలు):** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలమే ఆనాటి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అని, త్యాగాలకు ప్రతిరూపమే పొట్టి శ్రీరాములు అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అనపర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో మనోజ్ రెడ్డి పాల్గొని, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ ఆనాటి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటులో అమరజీవి పొట్టి శ్రీరాములు వారు కృషి వారు చేసిన త్యాగం మరువలేనివని, ఆ త్యాగ ఫలమే మన రాష్ట్రమని అన్నారు. ఆనాటి త్యాగమూర్తులు మనకు అందించిన ఫలమే ఈ రోజున మనం అనుభవిస్తున్నామన్నారు. 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి వారి ప్రాణాలను తెలుగు ప్రజల కోసం, తెలుగు నేల కోసం, తెలుగు తల్లి కోసం త్యాగం చేశారన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను, ఆయన సిద్ధాంతాలను అను సరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సూర్య కుమారి, ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, ఎమ్మార్వో అనిల్ కుమార్ ఇతర నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan